

రోడ్డుప్రక్కన...ఓ మనిషి చచ్చి పడిఉన్నాడు. తలనుంచి కాళ్లవరకూ నిండుగా దుప్పటి కప్పిఉంది. ప్రక్కనే ఆ శవం తాలూకు పెద్దోడు, చిన్నోడు కూర్చుని ఏడుస్తున్నారు. వెనుకనున్న గోడపైన 'ప్రకటనలు అంటించరాదు' అని తాటికాయలంత అక్షరాలతో వికారంగా ప్రకటనలు అంటించి ఉన్నాయి. కొంచెం క్రింద, అక్కడక్కడా 'దడిగాడు వానవిడిచ_తిప్పి చదువుకో' అని బొగ్గుతో పిచ్చిపిచ్చిగా వ్రాశారెవరో. సగం చినిగిపోయిన సినిమా పోస్టర్లు. మీసాలు పెట్టబడిన తారల తలలు గోడలనుండి తొంగిచూస్తున్నాయి.

పెద్దోడు:— (నెత్తికొట్టుకుంటూ) పోయావంట్రో దేవుడా! మమ్మల్ని వదిలి చచ్చావంట్రో రాముడా!

చిన్నోడు:— (శవంమీద పడి) అయ్యోయ్,

అయ్యా, నువ్వులేవంటే అయ్యా!

[ప్రవేశం : సన్యాసి]

సన్యాసి:—(ప్రవేశిస్తూ)జై సద్గురురాయా, జై సద్గురురాయా...

చిన్నోడు:—(స్వామిని చూస్తూ)అయ్యోయ్, అయ్యా!

పెద్దోడు:—(చిన్నవాడిని పట్టుకొని) ఇంకెం అయ్యరో, కొయ్యైపోయాడ్రో!(చిన్నవాడ్నివదిలి శవంమీద పడి) మా అక్క అడిగితే ఏమని చెప్పన్రో బావా! దిక్కుమాలిన చావు సస్తివి గదంట్రో!

సన్యాసి:— (ఏడ్పువిని, ఆగి, చుట్టూ కలియ జూసి, శవాన్ని సమీపించి) ఏమైంది నాయనా?

పెద్దో:— (తలెత్తి) పేనంపోయింది సామీ. మా బావ సచ్చిండు.

సన్యాసి:— (నిట్టూర్చి) అందరం ఓరోజు పోవాల్సిందే నాయనా. ఏడవకు, ఏడవకు. పుట్టిం తర్వాత చావు తథ్యం.....

పెద్దో:— ఇల్లు వాకిలిడిచి ఇక్కడొచ్చి సచ్చావా బావా!

సన్యా:— ఎక్కడ పుట్టాడో, ఎక్కడ పెరిగాడో ఇక్కడ చావమని రాసుంది గాబోలు! ఏం చేస్తాం? ఎవరి కర్మ వాళ్లది. ఎక్కడైనా చావు తప్పదు. చివరికి ఆ ఏడు సముద్రాలు దాటి, అవలున్న జీవగడ్డలో దాక్కున్నా, జీవాన్ని ఆ యమ దూతలు పట్టుకెళ్లక మానరు.

చిన్నో:— అయ్యోయ్ అయ్యా, అమ్మకు నువ్వెక్కడున్నావని చెప్పేదే!

సన్యా:— పిచ్చివాడా! ఉన్నదేమిటి? లేనిదేమిటి? అంతా ఉంది, ఏమీలేదు. ఇదంతా మిధ్య. మధ్యన మనం తెలుసుకోలేకుండా ఉన్నాం. అంతే.

చిన్నో:— ఏళ్లుగూడా ఏమంత ముదర కుండా పోయావుగదంట్రో!

సన్యా:— చావుకు వయోభేదాలు లేవు, నాయనా. ఎప్పుడొస్తుందో ఏమీ తెలియదు. "నావరాకడ ప్రాణపోకడ తెలియలేమురా నరుడా," అన్నాడు మా గురుడు. జై సద్గురురాయా.

పెద్దో:— ఇంతమంది నరమానవులుండగా నీకే రావాల్రటా సావు!

సన్యా: చావు అందరికీ అంతతేలిగ్గా లభించదు, బాబూ. దానికి ఎంతో పుణ్యం చేసుకొని ఉండాలి. ఏడ్చి ఏం లాభం? ఈ ప్రపంచ బంధాలను తెగ తెంపులు చేసుకొని వెళ్లినందుకు సంతోషించు.

పెద్దో:— (దిగ్గున లేచి) సంతోషించాం లేవయ్యా, మాబాగా సెప్పొచ్చావ్, బొట్టుపెట్టి పిలిసినట్టు!— హూ! మావాడు సచ్చి మేమేడుస్తుంటే, సంతోషించాలట సంతోసం...సావంటే సన్నాసమనుకున్నావా?

సన్యా:— (శాంతంగా) శాంతించు, నాయనా. కోపం కూడదు. అహమనేది వినాశానికి హేతువన్నారు. అతనికేం? హాయిగా వెళ్లిపోయాడు. పోయినవాడు ఏడిస్తేమటుకు తిరిగొస్తాడా?

## పాత్రలు

శ్రీ ముడి శవం, వాడి తాలూకు పెద్దోడు, వాడి తాలూకు చిన్నోడు, సన్యాసి, మిస్టర్ ఎవ్విరిబడీ. వ్యాపారి, రౌడీ వెంకన్న, సంఘ సేవకుడు, హెల్త్ ఇన్స్‌పెక్టర్, మెడికల్ కాలేజి విద్యార్థి, పోలీస్, దారినపోయేవాళ్లు...

పెద్దో:—(కోపంగా) వస్తాడో, రాడో. మద్దె నీకేమొచ్చి చచ్చింది? అంత కష్టంగా ఉంటే నవ్వుతూ పో; ఎవడిక్కావాలి నీ ముద్దులు బుద్ధులు?

సన్యా:— (నిట్టూర్చి) పాపం! విచారంలో మునిగి ఏమేమో అంటున్నాడు. అననీ, మనల్ని కాదనుకుంటే సరి. జననం దుఃఖం, మరణం దుఃఖం అన్నారు. పుట్టినప్పుడు ప్రసవవేదన, గిట్టినప్పుడు అదో ఆవేదన, అదే మాయ, అంతా లయ, జై సద్గురురాయా...

"నాది నాదంచును కలవరించాబోకు,
నీదేది లేదురోరన్నా—
ఉందంత మిధ్యరా అన్నా—"

(పాడుకుంటూ వెళ్లిపోయాడు)

పెద్దో:— (సన్యాసి వెళ్లినవైపే చూస్తూ) పోయాడు దొంగసచ్చినోడు, హూ! సావంటే తేలిగ్గా ఉంది ఈడికి! అంతగా సెప్పుతడే, ఈడు సావరాదా అంట! వేదాంతం ఎల్లబోశాడు మెట్ట వేదాంతం, కూటికా, గుడ్డకా! అంతేలే. ఆ రెంటికీ కాపోతే ఎందుకీ వేదం!

[ప్రవేశం మిస్టర్ ఎవ్విరిబడీ. ఫుల్ సూట్: నెత్తినహాట్: ఒక చేతిలో కాలుతున్న సిగరెట్ : మరోచేతిలో లెదర్ కేస్.]

పెద్దో:—(మిస్టర్ ఎ. బ. నిచూసి) ఓరిబావో! కూడూ గుడ్డా లేకుండా సస్తివిగదంట్రో! (చేతులో ముఖాన్ని కప్పుకొని ఏడుస్తున్నాడు)

మిస్టర్:— వాట్! వాట్! చచ్చాడా! హెల్! కూడూ గుడ్డా లేకుండా! అంటే ఆకలిచావు! దేశంలో కరువు! ఎంక్వయిరీ చేయటానికి ఓ కమిటీని వేయమని పార్లమెంటులో అడగాలి. (శవందాపుకు వెళ్లి, ఎగాదిగా చూసి) యూ,

శ్రీరామ్‌చంద్

మిస్టర్!... ఓ మిస్టర్!

పెద్దోడు:— (ముఖంమండి చేతులుతీసి, అటు ఇటూ చూస్తూ) ఓరుసామీ?

మిస్టర్:— నేనేనోయ్. ఎవరు మీరు?

చిన్నో:—కనిపిస్తలా బాబూ? మనుమలం.

మిస్టర్:— మైగాడ్!

పెద్దో:— వాడెవడు బాబూ!

మిస్టర్:— దేవుడు. మనకు లేడులే. ఓ ఐ యామ్ సారీ, నేను మీకు తెలియదుగా. తెలుసుకోండి. నన్నల్ని అందరూ మిస్టర్ ఎవ్విరిబడీ అంటారు. అనగా మనం అందరివాళ్లమని అర్థం. ఎవరికే కష్టం కలిగినా, మనం రెడీ అంటే తయార్. మానవసేవే మా ఆదర్శం.

పెద్దో:—మా, మా, అంటుండారు—ఎంతమందేమిటి బాబూ తమరు? ఎదుట ఉంది ఒక్కరేగామరి!

మిస్టర్:— నో, నో, నో. మనం బోలెడు చాలా మందిమి. మీరూ నేనూ, ఇంకా ఇంకా కలిసినెరిసి ఎంతోమందున్నాం. ఇంతకూ మీరు?

చిన్నో:— (పెద్దోడితో) ఏంది మామో, ఈయన్ని సూడబోతే నాటకాల్లో పార్టు వేసేట్టుంది.......

మిస్టర్:— ఓ, మీ, మీ, మీ, పార్టుకాదు, పార్టీ. మీరెవరితట్టుని?

పెద్దో:— అదేంసెప్పె సామీ! మేం సచ్చినోడి తట్టుగాక మరో ఎదవకి ఐట్టుంటామా!

మిస్టర్:— ఓ, యు హావ్ కిల్డ్ మి... చచ్చినోడు ఎవరితట్టు?

పెద్దో:— మాబట్టే. మామీద ఒట్టు....

మిస్టర్:— ఓ, డిస్‌గ్రేస్! అవమానం..... యు హావ్ నో పార్టీ? యు ఆర్ నోబడీ!

పెద్దో:— (కోపంతో లేచి నిలబడి) ఇదో సామీ, ఇచారంలో ఇరుక్కుపోయామని ఎకసెక్కాలాడకు. అదేదో మన బాసలోనే తిట్టిపోయ్. ఇంగిలీసులోనూ, ఎంగిలిపీసులోనూ అంగిలి కరాబు సేసుకోవద్దు.

మిస్టర్:— ఓ బ్రదర్, యు ఆర్ మిస్టేకెన్. నన్ను అర్థం చేసుకోలేదు మీరు. మాపార్టీలో చేరండి, మీకేకొదవుండదు.. ఏమన్నా కష్టాలుంటే మీ తరపున పార్లమెంటులో ప్రశ్నల వర్షం కురిపిస్తాను. ప్రభుత్వాన్ని గడగడలాడిస్తాను.

పెద్దో:— పేదోళ్లం! మాకెందుకయిబాబూ. సచ్చినోడ్ని దానంసేయాలి. కూస్త సాయం చేయండి.


మిస్టర్:— కూస్తేమిటి బ్రదర్! భారీ ఎత్తునే చేసేద్దాం. పార్టీ వాళ్లందర్నీ పిలిచి, శవాన్ని, మిమ్మల్ని గ్రాండ్ ప్రొసెషన్‌లో అనగా పెద్ద ఊరేగింపుతో స్మశానానికి తీసుకొని వెళ్తాం.

చిన్నో:— (గాభరాగా) మమ్మల్ని కూడానా!

మిస్టర్:— ఓ యస్, తప్పక.....

పెద్దో:— అదేంటి సామీ, బతికున్నాళ్లనే తగలేస్తారేంటి?

మిస్టర్:— నో, నో,నో, సన్మానం చేయ




## రోడ్డు ప్రక్కన

స్తాం కాంప్రమేడ్, ఘన సన్మానం. మా పత్రికల్లో మీఫోటోలు వేయిస్తాం. పదవుల్లో ఉన్నవాళ్ల అసమర్థత కారణంగా ఓ పేదవాని ఆకలిచావని తాటికాయంత అక్షరాలతో ప్రచురిస్తాం. దేశమంతా సంతాప సభలు ఏర్పాటు చేయిస్తాం. అంతక్కైతే సమ్మెలు నడిపిస్తాం.

పెద్దో:— అయన్నీ తమరే సేయించుకోండి బాబూ. లేనోళ్లకి మాకెందుకు!

మిస్టర్:— ఛ, ఛ, అదేకూడదు బ్రదరూ. ఉన్నోళ్లంటి, లేనోళ్లంటి! మనమంతా ఒకటే, ఒకే కులం, మానవులం. అదే మాపార్టీ ఆశయం, ఆదర్శం. ఉన్నోళ్లను ఊడ్చేసి లేనోళ్లకిస్తాం. రెండిటిని ఒకటి చేస్తాం.

పెద్దో:— (బుర్ర గోక్కుంటూ) తెల్వ కడుగుతా బాబూ. ఉన్నోళ్లది లేనోళ్లకిప్పిస్తే, ఉన్నోళ్లు లేనోళ్లు, లేనోళ్లు ఉన్నోళ్లు అవుతారు గందా, తప్పదియ్య! మళ్లీ ఉన్నోళ్లు లేనోళ్లు అనే రెండు తెగలు ఉండిపోతాయిగా!

మిస్టర్:— (షాక్‌తిన్నట్లు ఒక్క అడుగు వెనక్కు వేసి) నోనోనో అలాకాదు బ్రదరు. ఉన్నోళ్లదంతా తీసుకొని, లేనోళ్లతోబాటు వాళ్లకూ సమానంగా పంచుతాం.

పెద్దో:— బాబ్బాబు, మీకు పుణ్యముంటుంది. మా బావను దానంసేయాలి. ఎంతో వద్దు, మీకున్నదాంట్లోకూస్త ధర్మం సేయండి. అంతకుమించి పార్టీలూవద్దు, పట్టులూవద్దు.

మిస్టర్:— ఓ, వాటెఫాల్ మై కంట్రీమెన్! ధర్మం అంటే బిచ్చం. బిచ్చం వేయటం నేరం. అది దేశానికి అరిష్టం. ప్రభుత్వానికి అవమానం. (టైముకోసమని గడియారంలేని చేతిని చూసుకొని) ఓ! టైమైంది. ఇవాళ ముష్టి సమస్య మీద అసెంబ్లీలో అకస్మాత్తుగా ప్రశ్నలు కురిపించాలి. ఇదిగో బ్రదర్స్, బాగా ఆలోచించుకోండి. మా పార్టీలో చేరితే దయలూ, ధర్మాలూ అడుక్కోనక్కర్లేదు. ఆకలితో చావక్కర్లేదు. అంతక్కైతే మీకో టిక్కెట్టిచ్చి రాబోయే ఎలెక్షన్లో నిలబెట్తాం. అయితే గెలిస్తే మాపార్టీ పదవిలోకి వస్తే మీకో మంత్రిపదవి ఇస్తాం. మానవసేవే మా ఆదర్శం. మా తలుపులు మీకోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి. యు ఆర్ వెల్‌కమ్; గుడ్‌బై. గుడ్‌లక్....

[వెళ్లటానికన్నట్లు రెండు అడుగులు ముందుకువేసి, ఆగి, వెనుదిరిగి "మన పేరు తెలుసుగా? ఎవ్విరిబడీ — మిస్టర్ ఎవ్విరిబడీ" అని గబగబా వెళ్లిపోయాడు.]

చిన్నో:— ఆదేం పేరుమావా, ఏదో బడి లాగుంది!

పెద్దో:— పాడుబడ్డ గుడిలేరా. అంతా హడావుడి. నోటికొచ్చినట్లు కూసేయుటమేగాని,

చేయటానికొచ్చేతలికి చెప్పకుండా పారిపోవటమే... ఆ కోతలకి ఎప్పుడూనకూడా ఇరిగి చావదు; మూశావుగా, దర్మం అవగానే దరిదాపుల్లోకూడా లేకుండాపోయాడు....

[ప్రవేశం : వ్యాపారి]

చిన్నో:— (వ్యాపారిని చూసి, శవంమీద పడి) పొయ్యావుగందే అయ్యో!

పెద్దో:— పోతూపోతూ మా అక్క పసుపు కుంకం గూడా పట్టుకెళ్తివే!

[వ్యాపారి శవాన్ని సమీపించి, తేరి పారచూసి, ముఖం ముడుచుకొని వెళ్ల బోతాడు.]

చిన్నో:— (లేచి వ్యాపారి దగ్గరకు వెళ్లి) పున్నెం వుంటుంది బాబూ, ఓ కానీ డబ్బులిప్పించండి.....

వ్యా:—(ఆగి) ఇక్కడేమైనా డబ్బులు కాసే చెట్టుందనుకున్నార్రా, తేరగా పారేయటానికి! కానీ కావాలంట కానీ. తెల్లారి ఇదో బోణీ!

పెద్దో:— వచ్చాను బాబూ. తోసింది దానం చేయండి.

వ్యా:— ఎంతమంది సావటంలా! సచ్చి నోళ్లందరికీ దానం సేయటం మొదలెడ్తే ఈపాటికి లోకం దివాలా తీసిపోయేది.

పెద్దో:— ఉండోల్లు తమరే అలాసెప్తే ఎలాగయ్యా! ఊరెల్తూ ఎల్తూ మద్దెమార్గంలో రోగం ముసించుకొచ్చింది, అదేం రోగమో, మాయదారి రోగం నిండుపేణాన్నే పొట్టనెట్టుకుంది.

వ్యా:— ఊరెళ్లే వాళ్లయితే డబ్బూదస్కం లేకుండా ఎందుకు బయలుదేరారు? అయినా సచ్చేవాడు ఎక్కడో సావక మా ఊళ్లోనే ఎందుకు సావాలంట!

చిన్నో:— ఎక్కడ సావాలనుంటే అక్కడే సస్తారంట సామీ. ఆయన్నేరు, ఆ సన్నాసి, ఆయన సెప్పిపోయిండు.

వ్యా:— చెప్పటానికేం, నేనూ బోలెడు చెప్తారా. ఈకాలంలో బతికున్నోళ్లకే లేదు, ఇంకా సచ్చినోళ్ల కెక్కడ్నుంచి తెస్తామంట!

పెద్దో:— తలో కూస్త యిస్తే, ఎత్తి పారేస్తాం, బాబయ్యా—

వ్యాపా:— ఓ....రి! ఎత్తేయటానికి నెత్తి నోరూ కొట్టుకు చావాల్రా! ఇసిరిపారేస్తే పోలీసుండొచ్చి చక్కా పట్టుకుపోద్ది. పోయినోడు పోగా, పోరంబోకు ఖర్చెందుకు, దండగ!

[ప్రవేశం : రౌడీ]

రౌడీ:—(వ్యాపారి వెనగ్గా వెళ్లి, వీపుమీద చరిచి) ఏంది యాపారమయ్యా ఖేమం!

వ్యా:—అమ్మో! (ఎగిరి గంతేసి) ఆంజనేయం, ప్రసన్నాంజనేయం, ప్రభాదివ్యకాయం...(రౌడీ వెంకన్నను చూసి) నీవట్రా ఎంకన్నా! నీ అబ్బ జిమ్మడ, గుండెలు దడదడలాడాయి గదంట్రా! ఇంటికెళ్లి దడుపుమంత్రం పెట్టుకునేట్టు సేస్తివే!

రౌడీ:— (మీసంమెలేస్తూ) లోకాన్ని మింగేవాడికి నీకు దడుపేంటి! ఏంది, తెల్లారే బయలుదేరావు! గిరాకీ బేరమేదైనా....

వ్యా:— బేరానికే గిరాకీ తగ్గి, బాకీలు మాత్రం పేరుకుపోయాయిరా, ఎంకన్నా. అసలు యాపారమనేది జరిగేడుస్తుంటేనా! కొనబోతే కొరివి, అమ్మబోతే అడివి....

రౌడీ:— అద్సరే, ఆ అడివికి కొరివంటిస్తే బాగ్గాస్తుంది. అప్పుడు బస్తాలు బస్తాలు బజార్లో అమ్మి, బంగారం పాతరేయచ్చు. సరేగాని, సెట్టీ, ఇయాల నిద్రమంచాన ఓరి ముఖం చూశానో, ఎర్రని ఏగాని కంటబడ లేదనుకో. కడుపులో దేవుడు గుడగుడమని గొడవ సేస్తున్నాడు. చల్లబర్చాలిగా. ఏదో, ఇయాల కాఫీకి నీవంతేసాలే... (చిలిపిగా నవ్వుతాడు)

వ్యా:— (ముఖం ముడుచుకొని) దొరక్క దొరక్క నేనే దొరికానూ నీకు? బాబ్బాబు ఏమనుకోకు, ఇయాల్టికి వన్నొదిలేయ్.

రౌడీ:— ఒదిలేస్తే మళ్లీ రేపు నువ్వు దొరికిచస్తావా? ఇంట్లో ఉండే లేదనిపిస్తావ్. అయినా, మళ్లీమళ్లీ రావటం కష్టంలే. ఇప్పుడే వుందేదో రానీ.

వ్యా:— (కోపంతో) ఏంది రానిచ్చేది! రోజూ నీకిదో రివాజైపోయింది. వాదగ్గరేమైనా ముల్లె మూల్గుతుందనుకున్నావా?

రౌడీ:— మూల్గేదేదో ఇంట్లో ఖపెట్టెలో మురిగిపోతున్నదనుకో.... మర్యాదగా అడిగితేనీవెప్పు డిచ్చి సచ్చావులే, ఆ సిద్దయ్యగాడిలా నేను.... (వీపు చరచాడు)

వ్యా:— (వెనక్కు తగ్గి) ఓరోరి, కొంచెం దూరంగా వుండక! మాకు మాదకం....

రౌడీ:— మాదకాలు చచ్చిపోయినోళ్లకే లేనయ్యా, బతికున్నోళ్లకు అంటుకోవు. అసలు డబ్బిచ్చి పుచ్చుకోవటానికి అటువంటివేం అడ్డు రావులే.... (మీదకు వెళ్లుతాడు)

వ్యా:— అదిగాదురా, ఎంకన్నా. కొంచెం ఆగు. ఆగమంటే—నీకుమాత్రం తెలీదూ. నేనెంతో, నా యవారమెంతో?

రౌడీ:— తెలీకే అడిగానంటావా? (మీసం మెలేస్తాడు)

వ్యా:— అంతేననుకో. అయినా, ఇదివరకటి దిచ్చి పారేస్తే, ఇంత సిక్కొచ్చిపడదుగా.

రౌడీ:— ఇదొకటా! అదేం లాభంలేదు. పాతపాతే, కొత్తకొత్తే.

వ్యా:— అయితే తప్పదంటావ్!

రౌడీ:— ఏరికి తప్పినా ఈడికి తప్పదనుకో. (జేబులోనుండి చాకుతీసి, ఈ చేతిలోనుండి ఆ చేతులోకి, ఆచేతిలోనుండి ఈ చేతిలోకి ఎగరేస్తూ) రౌడీ ఎంకన్నంటే....

వ్యా:— (బెదిరిపోయి) నాకు తెలియందా!

(తరువాయి 47 వ పేజీలో)



గృహోన్ముఖి

చిత్రం—వై. బాలయ్య (నారాయణరావుపేట)

# రోడ్డు ప్రక్కన

( 23 వ పేజీ తరువాయి)

(బిక్కమొగంతో చాకునే చూస్తూ, గబగబా లాంటీమండి పావలా కానుతీసి) ఇంద ఇడ్లీతాగి, కాఫీ తిను....

రాజీ :— (తీసుకొని) నిన్నుకూడా తినొద్దూ! ఏందిది ముష్టోడికిచ్చినట్టు! పావలా! బోడిపావలా! ఛీ! (తువుక్కుమని ఉమ్మేశాడు)

వ్యా:— (దిగులుతో) నావద్ద అంతకుమించి లేందే!

రాజీ:— చేతికి రాందే అను. నీకంత కష్టంగా ఉంటే నేనే తీసుకుంటాలే... (పెట్టి జేబున్నైకి చేయి పోనిస్తాడు)

వ్యా:— (వెనక్కు తగ్గి) ఉండ్రా, ఎంకన్నా, నేనిస్తానన్నానా! (రూపాయితీసి) నీదగ్గరుంటే ఖర్చయి పోతుందనిగాని... ఇంద తీసుకో, చాలా!

రాజీ:— చాలటానికి అద్దూపద్దూ ఎక్కడిదిలే. అంతగా అవసరమైతే మళ్లీ వస్తాలే.... (రూపాయి తీసుకొని వెళ్లబోతాడు)

పెద్ద:— పోయావు గదంట్రా బావా!

చిన్న:— సచ్చిపోతివి గదే అయ్యో...

రాజీ:— (వెళ్లేవాడల్లా ఆగి) ఒరేయ్, చచ్చినోడు ఏడిస్తే వస్తాడట్రా! ఇంద యీ పావలా ఉంచుకో... (పావలా విసిరేశాడు)

పెద్ద:— (పావలా తీసుకొని) నాలుగుకాలాల పాటు సల్లగా ఉండు బాబయ్యా.

రాజీ:— (నవ్వుతూ) నేను కాదురా, మన యాపారమయ్య సల్లగా ఉండాలేగాని మనకు సల్లా అన్నానికి కరువుండదు. (వ్యాపారివైపు తిరిగి) వస్తా, యాపారమయ్యా. నువ్వూ యీదోవనే వస్తున్నావా?

వ్యా:— (వైరాగ్యంగా) ఎవరిదోవ వాళ్లదేరా, ఎంకన్నా. నువ్వెళ్లు.

రాజీ:— (నవ్వుతూ) వెళ్లక ఇక్కడేం నిలబడమంటే: (వెళ్లిపోయాడు)

వ్యా:— హా! ఆ దేవుడు యీ ముదనష్టపోళ్లని ఎందుకు పుట్టిస్తాడో తెలీదు, ఎద్దు మొద్దు స్వరూపాలు. మంచి మర్యాదాలేదు. పనిపాటు లేకుండా సాపాటుమాత్రం కావాలి.

పెద్ద:— బాబ్బాబు, జాలి నూపండి బాబూ.

వ్యా:— తాళికట్టిన దానికే జాలిలేదు. ఏళకి ఇన్ని మెతుకులు వండి పడేయటానికి ఏడుస్తుంది. ఈరోజు ఓరి ముఖం చూశానో ఒకటేంగాలు దండగ......

చిన్న:— ముష్టోడికిచ్చినంతయ్యా, ఓపైసా ఇప్పించండయ్యా.

వ్యా:— పైసా ఇప్పించాలీ, పైసా? ఇచ్చిన పావలా చాలదూ!

పెద్ద:— అది ఆ మారాజు దానంసేశాడు గదయ్యా!

వ్యా:— వాడో మారాజు, నువ్వోతరాజువి. ఎవడబ్బసొమ్మనుకున్నారు, పో పో.... (రాజీ వెళ్లిన దిక్కుగా వెళ్లబోయి, కంగారుగా చటుక్కున వెనుదిరిగి, మరోవైపు వెళ్లిపోయాడు)

పెద్ద:— అంతేరా సిన్నోడా, నోరున్నోడిదేరా రాజ్యం.

[ప్రవేశం సంఘసేవకుడు. ధోవతి, తలపాగా, కళ్లకు సులోచనాలు...]

చిన్న:— అయ్యో, నువ్వు లేవు గదంటే! నాకింక బొంగరం ఓరు కొనిస్తారే!

పెద్ద:— బావో, నువ్వు లేవు గదంట్రో!

సం:— (దగ్గరకు వెళ్లి) ఏమయ్యాడు?

చిన్న:— పోయిండు సామీ.

సం:— ఎక్కడికి?

చిన్న:— పైలోకానికి సామీ! ఊరెల్తా, దారిలో గుటుక్కుమన్నాడు. లేనివాళ్లం, దావం సేయటానికి దిక్కు తెలీటం లేదు.

సం:— అలాగా పాపం! దిగులుపడకు, మనమున్నాంలే.

పెద్ద:— ఓరు బాబూ తమరు?

సం:— అందరివాడ్ని, ఎవరికీ అందనివాడ్ని. లోకంలో అశుభం జరిగినా, శుభం జరిగినా మన చేతిమీదుగా జరగాల్సిందే.

పెద్ద:— ఆహా, ఎంత గొప్పోరుసామీ! తమరిని చూస్తుంటేనే మాకడుపు నిండిపట్నంది. ఒరేయ్ సిన్నోడా, మారాజులకి సేయెత్తి దండంపెట్రా. ఈ పెపంచంలో మీలాంటివాళ్లు ఒకరో ఇద్దరో ఉంటారు సామీ. సేయిసాచి ఎంతమంది నడిగాము! కసిరారేగాని, నిలిచి అడుకున్నోళ్లే లేకపోయారు.

సం:— అందుకేనోయ్ ఈ వెధవ లోకాన్ని మరామత్తు చేయాలనుకుంటున్నాం. అందరూ తమలాంటి మనుష్యులనుకోరు. మనిషిని మనిషిగా గుర్తించరు.

పెద్ద:— ఒకళ్లతో మనకెందుకులేసామీ. వాళ్లతీరే అంత. ఏదో తమకుతోసింది ధర్మం సేస్తే.....

సం:— ధర్మమేంటోయ్ కర్మ. అది మాకర్తవ్యం. ఉండు, ఇప్పుడే వెళ్లి అందర్నీ కలుసుకొని విరాళాలు పోగుచేసి కొస్తాను. (వెళ్లబోయిన వాడల్లా, ఆగి) చూశావ్, విరాళం ఎంత పోగవుతుందనేది చచ్చిపోయిన మనిషిమీద ఆధారపడి ఉంటుంది. ఇంతకూ మనవాడు కవేంకాదుగదా? అయితే రేపీపాటికి యీ ఊరిమధ్యన కంచు విగ్రహమే వెలిసిందనుకో.

చిన్న:— కవంటే ఏంది మావా!

పెద్ద:— అదో రోగం లేరా, ఊరకే కాగితాలు ఖరికేయటం. (సంస్కర్తతో) మావాడికి దస్కత్ చేతగాదు సామీ. ఏలిముద్రే.

సం:— రాజకీయ నాయకుడేంటి కొంప దీసి!

పెద్ద:— ఆ యాజ్యాల జోలే ఎరుగడు

# రహస్యఖి

## టి. వి. యం. అయ్యవారు

సరసిజాత గర్భచల
చ్చంచరీక ఝుంకృతివలె
మన్మనోంతరమున మొరయు
మధురమూర్తి పేరు నొడువ.

మణిస్థగిత సార్వభౌమ
మకుటమైన ఇచ్చిరేని,
చతుస్సముద్రవేలావల
యితమహోర్వి నొసగిరేని,

నాహృదయాంబరవీధి
నవశశిరేఖను జెప్పను.

ఆమె కురులు లేజీకటి
అలలజేయు నధమర్ణుల;
ఆమెయొడలినిగ్గు నవ్వు
నా దాడిమ సుమశోభల.

రండుమిత్రులార, ఆమె
రమ్యతనూరేఖ బాగడ!
తద్విలాస మధురిమకే
ధాత్రి బ్రదుకుచుంటి నేను,
తత్పదాబ్జ పీఠికకడ
ధారపోతు బ్రాణమైన.

ఏమిచెప్పవలె నికనా
ఇంతిపైని మమకారము?
ప్రణయభావమథన జనిత
భయదానల శిఖలనడుమ
నెడదబూదిగాగ ఊర్పు
లెనకమెసగ నధివసించి,

చేతులెత్తి మృత్యుదేవి
చేరరమ్మటంచు బిలుతు.

ఏటికడుగ నామెపేరు?
ఏమాత్రము నేనుచెప్ప?
ఇట్లె నాసమాధికేని
ఏను దానిగొంచుబోదు.

అంతెకాని నాహృదిలా
స్యమ్మునెఱపు నామె

జెప్ప.

(ఫ్రెంచికవి ఆల్ ఫ్రెడ్ డి ముస్సెట్ రచన ఆధారంగా.)

అనన్య సామాన్య ప్రచారంగల
తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక






ఐటెక్సు బింది
వివిధ ఆకర్షణీయమైన రంగు
లలో అన్నిచోట్ల లభించును.
అరవింద్ లేబరేటరీస్
పి. బి. నెం. 1415, మద్రాసు-17.

తెలంగాణా జిల్లాలకు, హైదరాబాద్ మినహా
ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు :
ప్రగతి ఏజెన్సీస్, విజయవాడ-1.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన వ్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా నేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము ముదలగువానిని గురించి స్పష్టముగా మాస వారీగా వ్రాసి రు. 1-25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. వార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P.)**
**P.B. 86, JULLUNDUR CITY.**


# రోడ్డు ప్రక్కన

సామీ!

నం:— పోనీ, నటుడుగాని, గాయకుడుగాని...

పెద్దో:—అబ్బే. పొయ్యేకాలమొచ్చిపొయ్యాడు సామీ!

నం:— హిందువా, మునల్మానా!

పెద్దో:— ఆళ్లిద్దరూ మడుసులు కాదా సామీ! మావాడికే కాదు, మాఊళ్లోనే ఆ అది లేదు. అంతా తోబుట్టువుల్లా ఉంటాం.

నం:—అంటే మీవాడు గాంధిగారి శిష్యుడా?

పెద్దో:— అదేమోగాని, అప్పుడప్పుడు "ఆయన్ను అన్నాయం సేసార్రా" అని వాపోయేవాడు సామీ.

నం:— ఇంకేం? చాలు. 'ఓ అహింసావాది దుర్మరణం అని చెప్పి అందరిదగ్గరా చందాలు వసూలు చేసుకొస్తాను. ఇక్కడే ఉండండి....

(వెళ్లిపోయాడు)

చిన్నో:— మళ్లీ వస్తాడంటావా మావా!

పెద్దో:—వెళ్లినోడు తిరిగి రావటంవుండదా. వస్తాడో రాసీ, రాడో అందరితోబాటు వాడూ ఒకడే.

చిన్నో:— లోకాన్ని ఏదో సేస్తావన్నాడే!

పెద్దో:— సెప్పినోడెవరూ సేయలేదురా. అయినా, ఆయనేం సేస్తే మనకేంలే. మనకు కావల్సింది దర్మం. ఇస్తే ఒకదండం. ఈయకపోతే రెండు దండాలు.

[ప్రవేశం : హెల్త్ ఇన్‌స్పెక్టర్]

పెద్దో:— బావో! బావా!

చిన్నో:— అయ్యోయ్ అయ్యా!

హె. ఇ:—(దగ్గరకు వెళ్లి)ఏంటీ న్యూసెన్స్, రోడ్డుపక్కన!

పెద్దో:— సచ్చినాడు బాబయ్యా.

హె.ఇ:— చస్తే! ఇక్కడెందుకుంచారు?

పెద్దో:— సేత కాసైనా లేదయ్యా, దానం సేసి పున్నెం కట్టుకోండి.

హె. ఇ:— పుణ్యాన్ని కట్టుకున్నంతమాత్రాన అన్నం పెట్టదుగాని, ఈ శవం ఇక్కడుండటానికి వీల్లేదు.

పెద్దో:— ఈచోటు తమదా బాబయ్యా?

హె.ఇ:— మీతాతగాడిదనుకున్నావా? ఇది ఈ ఊరు మునిసిపాలిటీ వారిది, నేను వారి తాలూకు హెల్త్ ఇన్‌స్పెక్టర్ని. ఊఁ, ఊఁ త్వరగా ఇక్కడ్నుంచి తీసుకు వెళ్లండి.

పెద్దో:—(లేచి)కనికారంసూపండిబాబయ్యా.

హె. ఇ:— కారంలేదు, ఉప్పులేదు. ఆ రెండిటికి కరువొచ్చిపడింది. అందరికీ పంచటానికి అందుబాట్లో లేదు. ఎప్పుడు చచ్చాడు వీడు?

పెద్దో:— మొన్న పొద్దుటేళ బాబయ్యా.

హె. ఇ:—(వేళ్లతో లెక్కబెట్టి) అంటే ముప్పైఆరు గంటలు దాటిపోయిందన్నమాట! చచ్చిపోయిన ముప్పై ఆరుగంటల్లోగా మునిసి

పోలీసుకి రిపోర్టివ్వాలని తెలీదూ?

పెద్దో:— నిజంగా తెలీదు బాబయ్యా.

హె. ఇ:— తెలీకపోతే తెలుసుకోవాలి. అందుకు నావూచీ ఏం లేదు. పోయినవాడి పేరు, నీపేరు! చెప్పు. కేసుపెట్టాలి.

పెద్దో:— బాబ్బాబు, మీ కడుపున పుడ్తాం, చెమించండి.

హె. ఇ:— వీల్లేదు. ముందు నీపేరూ ఊరూ చెప్పు.

పెద్దో:— రచ్చించండి బాబూ. పేదోల్లం....

హె. ఇ:— పేదోళ్లయినా, పెద్దోళ్లయినా మాకొకటే. రూలు రూలే. అందరికీ ఒకటే రూలు.

[ప్రవేశం: దారినపోయే ధర్మయ్య]

హె. ఇ:—(పెద్దోడితో) ఊఁ, నీపేరు చెప్పు.

ధర్మ:— ఏంటిసార్, ఏమైంది?

హె. ఇ:— మనిషి చస్తే మునిసిపాల్టీకి కబురుచేయలేదు చూడవయ్యా!

పెద్దో:— తెలీక సేయలేదు బాబూ, చెమించ మంటున్నా.

ధర్మ:— పోనీలెండి సార్. పేదవోళ్లు. చచ్చి పోయాడనే దిగులుతో మరిచిపోయుంటారు.

హె. ఇ:— మరచిపోతే నేనేం చేసేదయ్యా? రేపు జనన మరణాల లెక్కల్లో తప్పొస్తే పైవాళ్లు నాగొంతు పట్టుకుంటారు.

పెద్దో:— ఈసారికి వదలండి బాబూ, ఇం కెన్నడూ ఈ తప్పిదం సేయను. ఈ తడవ పానబోయేముందు వచ్చి యిన్నవించుకుంటా.

హె. ఇ:— ఏమన్నావ్?

ధర్మ:— తెలిసీ చావని మేళం సార్. చూసీ చూడనట్లు పోవాలి. ఏమీ ఇచ్చుకునే స్థితిలో గూడా లేనట్లుంది.

హె. ఇ:— ఇచ్చినా పుచ్చుకునేదెవరయ్యా! ఇదేం ఉద్యోగమనుకున్నారా, అలాటిప్పొ గొంగూ రనుకున్నావా! ఈసారి మళ్లామాటన్నావంటే చూడు ఏంచేస్తానో!

ధర్మ:— మరీ అంతకోపమైతే ఎలా సార్. నేనేం సి. ఐ. డి. ని కాదు. తమ పాతకాపునే. అవన్నీ ఇప్పుడెందుకుగానీ, పాపం వాళ్లను వది లేయండి; పాపం చాలా కష్టంలో ఉన్నట్టున్నారు. (వెళ్లిపోయాడు)

హె. ఇ:— సరేనోయ్. ఇంతకూ వీడు ఏ రోగంతో చచ్చాడన్నావ్?

పెద్దో:— నేనేం అనలేదు సామీ. అరోగ మేందో నాకు తెలిందే.

హె. ఇ:— కలరా కాదుకదా?

పెద్దో:— అదేటిరోగం బాబయ్యా?

హె. ఇ:— వాంతులూ, విరోచనాలూ......

పెద్దో:— యిరోచనంగాలేదు, వాంతీ అవ లేదు. గొంతెండి సచ్చాడు బాబయ్యా.

హె. ఇ:— సరే. ఇది మొదటి తప్పుగా వదులుత్నా. మరెప్పుడైనా ఇటువంటిది జరి గిందో జాగ్రత్త! త్వరగా ఇక్కడ్నుంచి శవాన్ని తీసుకెళ్లండి... (వెళ్లిపోయాడు)

పెద్దో:— ఇప్పుడు సచ్చాడని, మళ్లీమళ్లీ సస్తాడా! సచ్చినా తప్పదన్నమాట బాధ!

[ప్రవేశం: మెడికల్ కాలేజీ విద్యార్థి]

పెద్దో:— బాబూ, బాబూ! మడిసి చచ్చి పోయాడు. దర్మం సేయండి బాబూ.

మెడి:— (దగ్గరకు వెళ్లి) రోగమొచ్చి చచ్చి పోయాడా?

పెద్దో:— ఏమోబాబూ, మాయదారిది, అట్టే వచ్చింది, ఇట్టే పొయ్యాడు.

మెడి:— ఇదివరకెప్పుడైనా వచ్చిందా?

పెద్దో :— చావా బాబూ!

మెడి:— కాదోయ్, ఈ రోగం.

పెద్దో:— లేదయ్యా, ఇదే మొదటిసారి, తుదిసారి.

మెడి:— అయితే ఇదేదో కొత్తరోగమై ఉండాలి. ఏదీ చూడనీయ్. (శవం దగ్గరకు వెళ్లాడు)

పెద్దో:—(అడ్డునిలిచి)సచ్చినోడ్నేం చూస్తారు బాబూ!

మెడి:— రోగమేంటో తెలుసుకుంటే, ఇహ ముందు ఎవరికీ రాకుండా మందివ్వ వచ్చు. (సగర్వంగా) నేను వైద్యం చదువుతున్నాలే.

పెద్దో:— అదేంటి బాబూ, మా యిడ్డూ రంగా సెప్తారు! ఈ బూపెపంచంలో వుండాలని రాసుంటే వుంటారుగాని, మందులూ మాకులూ ఇస్తే బతుకుతారా!

మెడి:— ఏమన్నావ్? సంవత్సరాల తరబడి పుస్తకాల దొంతర్లలో మునిగి తేలి, మేం చదివే చదువూ, గడించే అనుభవమూ వృథా అంటావా! ఎంతమంది మహనీయులు ఎన్నిమందులు కని పెట్టారు! ఎన్ని కొత్త విషయాల్ని కనుగొన్నారు. "కావూ" అన్న మహామహా రోగాల్ని ఎన్నిటిని నయంచేశారు. కళ్లులేని వాళ్లకు కాళ్లు, కాళ్లు లేని వాళ్లకు కళ్లు, సారీ, కళ్లులేనివాళ్లకు కళ్లు, కాళ్లు లేనివాళ్లకు కాళ్లు ఇచ్చారు, ఇస్తున్నారు.

పెద్దో:—(చిరాకుగా) ఎన్నిచ్చినా, సచ్చినోడికి పేనం ఇవ్వలేకపోయారు గదండీ!

మెడి:— అదీ త్వరలోనే ఇస్తామోయ్. ఇచ్చి తీరుతాం.

పెద్దో:— అప్పటిదాకా యీ శవాన్ని దానం సేయకుండా ఎలా వుంచేది సామీ! ఓ అణా డబ్బులిప్పించండి.

మెడి:— అణా డబ్బులేం కర్మ, పది రూపా యలే ఇస్తాను, నామాట వింటే.

పెద్దో:— (ఆశగా) ఏంది బాబూ, ఆ గొప్ప మాట?

మెడి:— ఈ శవాన్ని నాకిచ్చేయ్.

పెద్దో:— ఏంసేసుకుంటారు?

మెడి:— కోసి అరోగమేమిటో, దానంతేమిటో తేలుస్తాను. ఇటువంటి రోగాలు ఇహ ఎవరికీ రాకుండా అరికట్టుతాను. ప్రపంచానికి మేలు చేస్తాను.


పెద్దో:— (శవంమీద పడి) నేనివ్వను బాబో, నేనివ్వను. సివరకు పీనగూడా దక్కలేదని మా అక్క ఏడవదూ! ఓరి రాముడో, ఎందుకు సచ్చావురో!

చిన్నో:— ఎందుకు సచ్చావే అయ్యో అయ్యా!

[వ్యాపారి వచ్చి నిలబడి వింటున్నాడు]

మెడి:— ఇదిగో ఎందుకు చెడిపోతావు? నామాట విను. ఆ శవం నీకెందుకూ పనికిరాదు. పది రూపాయలిస్తాను, నాకిచ్చేయ్.

పెద్దో:— ఇవ్వను బాబో ఇవ్వను. సచ్చినోడ్ని సంపటానికి నేనొప్పను. ఓరి రాముడో! (ఏడ్పు స్థాయి హెచ్చిస్తాడు)



సుద్దముక్కలతో శివాలయం
శిల్పం—సుందరపిడి రెడ్డినాయుడు
(అమలాపురం)

చిన్నో:— అయ్యోయ్, అయ్యా!....

మెడి:— ఛీ, వెధవ ఏడుపూ మీరూనూ! ఇదిగో రూపాయి. (విసిరేసి) బాగాఆలోచించుకో— పది రూపాయలు. పైన మరో అయిదు, పది హేను రూపాయలు, కావాలనుకుంటే వచ్చి చెప్పు, ఆ కన్పిస్తున్నదే మేడ, అదే మా హాస్టల్. మెడికో శివమంటే ఎవరైనా చెప్తారు. పదిహేను రూపా యలు, అక్షరాలా పదిహేను......

[మెడికో శివం వెళ్లబోతాడు; వ్యాపారి అతడ్ని సైగచేసి ప్రక్కకు పిలుస్తాడు]

వ్యా:— పదిహేను రూపాయలు కాదుగాని పాతిక చేయండి—బేరం ఫైసలు చేస్తాను.

మెడి:—(ఎగాదిగా చూసి) మధ్య నువ్వెవరు?

వ్యా:— వాళ్లకు కావలసిన వాడ్నేలేవయ్యా. ఆ ప్రశ్నలన్నీ అనవసరం. నీకు కావలసింది శవం.

మనలా బేరమంటే బేరమే. పాతిక రూపాయ లకు పైసా కూడా తక్కువలేదు. పది రూపాయలు అడ్వాన్సిచ్చి వెళ్తే, పీనిగని మీ ఇంటికి పంపిస్తా.

మొడి:— అడ్వాన్సులేదు, గిడ్వాన్సులేదు. శవాన్ని తెచ్చి మొత్తం డబ్బు పట్టుకెళ్లు.

[వెళ్లిపోయాడు]

వ్యా: (పెద్దోడ్ని సమీపించి) ఒరేయ్, ఎందు కొచ్చిన ఏడ్పుగాని, ఆయనిస్తానన్నదానిమీద మరో రూపాయి నేనిస్తా; ఆ శవాన్ని వాకిచ్చేయ్.

పెద్దో: (కోపంతో) నీక్కాదు, వాడికి కాదు, ఆ దేవుడిక్కూడా ఇచ్చేది లేదు పోవయ్యా. ఈ శవంమీద బేరం సేద్దామను కున్నావా? అంతగా యాపారం సేయదలిస్తే, నీ శవాన్నమ్ముకో పో....

వ్యా: ఒరేయ్, ఒరేయ్, పిన్నా పెద్దా అని చూసి మాటాడు, చెప్పేది అర్థంచేసుకో. అంత గైతే మొత్తం ఇరవై చేసుకొని యిచ్చేయ్; అదైనా మన్నని...

పెద్దో: మన్నూ లేదు, నేమా లేదు. ఇచ్చేదిలేదు పోఅయ్యా. ఇందాక కానీ ధర్మం సేయమంటే కాదు పొమ్మంటివే! ఇప్పుడు జాలి పుట్టుకొచ్చిందా, జేబులు నింపుకోడానికి! పోఅయ్యా పెద్దమడిసే; ఇరవై రూపాయలు కాదు, ఇరవై ఏలు యిచ్చినా ఇచ్చేది లేదు.

[సంఘసేవకుడు ప్రవేశించాడు]

సంఘ: (ప్రవేశిస్తూనే) ఇదిగో తమ్ముడూ, వచ్చేస్తున్నానా, వచ్చేశాను. (వ్యాపారిని చూసి) ఓ, యాపారమయ్యగారూ, తమరూ ఇక్కడే ఉన్నారన్నమాట. .ఇంకేం మాకు నిశ్చింత...

వ్యా: (స్వగతం) చిక్కే వచ్చిపడింది. తెల్లారే ఓరి ముఖం నూశానో పీడిక్కడకు ఊడిపడ్డాడు. మాటాడితే చాలు, చందా అంటూ వెనుకబడతాడు. (ప్రకాశంగా) ఆ, మరేంలేదు, ఏమంది. వస్తా...

[గబగబా వెళ్లిపోయాడు]

సం: చచ్చు పీనాసి! చందా అడుగుతానేమో నని సందివ్వకుండానే ఉడాయించాడు. (పెద్దోడితో) ఆ! తమ్ముడూ, (కాగితాలు చూపుతూ) చూడు, ఎంతమంది దగ్గరకు వెళ్లానో, ఎంత డబ్బు పోగుచేశానో...

పెద్దో: నాది సతుకురాని బతుకు బాబూ.

సం: అయితే చదువుతా విను. వడియాల పాపయ్య: అణా కానీ; వడ్రంగి మాణిక్యం: బేడా అర్ధణా; దంతావధానం పేరయ్యశాస్త్రి గారు: రూపాయి; ఊరగాయల కూర్మయ్య: అర్ధరూపాయి — రేపిస్తానన్నాడు; పండ్ల వెంకయ్య: పావలా — మళ్లీ రమ్మన్నాడు; అవసరాల అబద్ధయ్య: అయిదణాలు; ముళ్ల పాలెం సత్తెయ్య: అర్ధరూపాయి; దారిన

# రోడ్డు ప్రక్కన

పోయేవాళ్లు: దమ్మిడీ తక్కువ రెండు రూపాయలు; గుప్తదానాలు పది రూపాయల పావలా అర్ధణా — మొత్తం అక్షరాలా పదిహేను రూపాయల ఒక్క అణా రెండు పైసలు. దీంట్లో పోగైంది పదునాలుగు రూపాయల అయిదణాల రెండు పైసలు...

పెద్దో: మీకు పున్నెముంటుంది సామీ?

సం: ఆ పుణ్యాన్ని జమతో చేర్చి, ఖర్చు విను. అందరి దగ్గరకు వెళ్లటానికి ఆటో రిక్షా, సైకిల్ రిక్షా వగైరా వగైరా అవగా కన్వేయన్సు చార్జీల క్రింద ఆరు రూపాయల పదణాలు; ఎండలో తిరిగినందుకు దాహం వేసింది గాన, సోడాలు, కలర్లు వగైరా అత్యవసర ఖర్చులు రూపాయిన్నర; దారినపోయేవాళ్ల దగ్గర వసూలు చేయటానికిగాను అయిదుగురు కుర్రాళ్లకు ఒక్కొక్కరికి అర్ధరూపాయి చొప్పున కూలీ డెయిలీ వేజెస్ ఎకౌంటులో రెండున్నర రూపాయిలు. వాళ్లకు కాఫీలు, సోడాలు వగైరా ఖర్చులు, డెయిలీ అలవెన్సు క్రింద రూపాయిన్నర; నేను భోజనానికి ఇంటికి వెళ్లి తిరిగి వచ్చినందుకు ఆటోరిక్షాకు గాను రూపాయి — మొత్తం వెరసి పదమూడు రూపాయల రెండణాలు. ఖర్చుపోగా మిగిలినది: బాలెన్సు ఒక్క రూపాయి మూడు అణాల రెండు పైసలు; నాకు తిరిగి ఇంటికి వెళ్లటానికి, దారిలో సాదరు ఖర్చులకు కావల్సింది ఒక రూపాయి; మిగిలేది మూడు అణాల రెండు పైసలు — ఇందా (ఇస్తాడు)

పెద్దో: (నిర్ఘాంతపోయి) ఏంది బాబూ ఇది?

సంఘ: నిరాశం. వీలైతే మళ్లీ కొంచెం వసూలు చేసుకొస్తాలే — ఆ మాటన్నావని నే



రాడాయె నాసామి?
కత్తిరింపుల చిత్రం—ఎ. ఆర్. మోహన్
(కాకినాడ-1)

నొచ్చేంతవరకూ ఇక్కడే కూర్చునేవు! శవాన్ని దహనం చేయటానికి ఏర్పాట్లు చేసుకో. వస్తా.

[వెళ్లిపోయాడు]

పెద్దో: (డబ్బుల్ని చూసుకొని, నిట్టూర్చి) మూడు అణాల రెండు పైసలు...

చిన్నో: ఏంది మావా అది?

పెద్దో: ఇరాలం రా—

చిన్నో: అంటే?

పెద్దో: ఆయన పొట్ట పెద్ద గంగాలం. ఇన్నావుగా యివారం. ఈ లోకమే ఇంతరా సిన్నోడా. ఎవడి పేరో సెప్పి, ఎవడో బతుకు తుంటాడు. కూటికోసం కోటి యిద్దెలన్నారుగా మరి. పోనీలే, వచ్చిందే దక్కుదల.

[జనం వస్తున్నారు]

పెద్దో: ఏరోయ్, ఓరో వస్తున్నారు.

చిన్నో: (హెచ్చు స్థాయిలో) పోయావు గదంటే అయ్యా!

పెద్దో: సచ్చిపోతివి గదంట్రా రామయ్యా.

[జనం చుట్టూ మూగారు]

1 వ: పాపం, ఎవరో చచ్చిపోయారు.

2 వ: ఆలోచిస్తే ఎవరికైనా తప్పదు.

3 వ: ప్చ్! చేసుకున్నవాళ్లకు చేసుకున్నం తన్నారు. లేకపోతే రోడ్డు ప్రక్కన చావట మేంటి!

[ప్రవేశం పోలీసు]

పోలీ: (గుంపును పరికించి చూసి) ఏయ్, ఏంటిది? రోడ్డనుకున్నారా? రహదారి బంగళా అనుకున్నారా? ట్రాఫిక్కుకు అడ్డం నిలబడ్డారు. పొండి, పొండి. ఏమిటా పొద్యం! (విజిల్ ఊదాడు. ఎవరూ కదలరు.) చెప్తే వినరేం! చెవుడొచ్చిందా! పొండి పొండి! (మళ్లా విజిల్ ఊదాడు. ఎవరూ పట్టించుకోరు.) ఆ! మీకంతా ఏదో ఇదిలాగుందే! పోలీస్ కానిస్టేబిల్ గదా అనుకుంటున్నారేమో! ఇవాళగాకపోతే రేపు, రేపుగాకపోతే మర్నాడు మనం ఇన్‌స్పెక్టరవుతాం, తెలుసా! ఇంకా కదలరేం! హాఁ! న్యూసెన్సు కేస్ బనాయిస్తేగాని తిక్క కుదరదు....

1వ వా:— ఏంటయ్యో పోలీసాయనా, ఎవడో చస్తే మామీద కేసు పెడ్తానంటావేంటి!

పోలీ:— అయితే నడిరోడ్డుమీద మీ ఊరేగింపేమిటి! (అంతలో అర్థం చేసుకున్నట్లు) ఆ! ఏమన్నావ్! చచ్చాడనేనా! ఉండండి, ఉండండి. మీరంతా ఇక్కడే ఉండండి. ఎట్లా చచ్చాడో, ఏమిటో సాక్ష్యమిద్దురుగాని. ఇప్పుడే వెళ్లి ఇన్‌స్పెక్టర్‌ను పిల్చుకొస్తాను.

3వ వా:— పుణ్యానికిపోతే పాపం ఎదురైందని చచ్చాడు గదా అని చూడటానికి వస్తే మమ్మల్ని ఇరికిస్తానంటావేంటయ్యా!

2వ వా:— అయినా, కాలంమూడి చచ్చిన

వాడికి సాక్ష్యాలూ, సబ్‌ఇన్‌స్పెక్టర్లూదేనికయ్యా?

పోలీ:— ఏమో ఎవడు చూశాడు, కాలం మూడి చచ్చాడో, ఎవరైనా చంపేశారో!

1వ వా:— ఎవడూ చంపలా. వాడంతట వాడే చచ్చాడు.

పోలీ:— అంటే ఆత్మహత్య అన్నమాట. ఆత్మ హత్య హత్యచేసినంత నేరం. అందుకు కఠినశిక్ష తప్పదు.

3వ వా:— చచ్చిన వాడికి శిక్షేమిటి? అదేదో భగవంతుడే వేశాడు.

2వ వా:— కేసులూ, కోర్టులూ అని మమ్మ ల్నెందుకు ఏడిపిస్తావుగాని, అవతలవాడి వాళ్ళ న్నారు. అడిగి తెలుసుకో.

పోలీ:— అయితే ప్రక్కకు తొలగండి.

[జనం ప్రక్కకు తొలగి దోవ చేశారు. పోలీసు శవం వద్దకు వెళ్ళాడు]

పోలీ:— (పెద్దోడితో) ఏయ్, ఎందుకు చచ్చాడు?

పెద్దో:— నాకేం తెలుస్తది బాబయ్యా. వన్నా ఓ ముక్కగూడా సెప్పిపోలా.

పోలీ:— అమాటే ఇన్‌స్పెక్టరుగారికి చెప్పు దువుగాని, ఠాణాకు రా—

పెద్దో:— ముందీ పీనిగని దానం సేయ నీయండి దొరా, అవకవస్తాను.

పోలీ:— ఓహో! బలే ఎత్తేశావే! ముందుగానే దహనంచేస్తే ఎలా చచ్చాడో తెలుసుకోలేమనా నీ ఉద్దేశ్యం! అదేం వీల్లేదు. మవ్వూ, శవం అంతా పదండి.

పెద్దో:— (చిన్నోడిని పోలీసు కాళ్ళమీద పడేసి) ఈడిమీద ఒట్టుబాబూ, సత్తెపెమా వంగా సెప్తున్నా. సచ్చినోడు మాబావ. కాలం తీరింది. ఆయువు మూడింది. పోయాడు. తగ లేయటానికి డబ్బులేక ఇక్కడుంచాం....

4వ వా:— పోనీలే పోలీసాయనా. పాపం, వాడ్ని వదిలేయ్. తికాణాలేనివాడు ఠాణాకు తీసుకెళ్ళి ప్రయోజనంలేదు.

2వ వా:— అయినా, బావచచ్చి ఏడుస్తున్న వాడిని మరింత ఏడ్పించటం న్యాయమనిపించు కుంటుందా?

పోలీ:— ఆమాత్రం న్యాయం నాకూ తెలుసు లేవయ్యా, పెద్ద చెప్పొచ్చావు. (పెద్దోడితో) సరేలేవోయ్. ముందా శవాన్ని ఇక్కడ్నుంచి తీసుకుపో.

పెద్దో:— ఎక్కడికి తీసుకెళ్లేది బాబూ. సేత కాస్సై నాలేందే!

5వ వా:— దహనం చేయటమంటే మాటల్తో వుందటయ్యా కానిస్టేబులూ! ఎంత తతంగమను కున్నావ్! కట్టెలు కావాలి. షట్టుకెళ్లేవాళ్ళు కావాలి. పాపం వలుగుర్నీ అడిగి నాలుగు డబ్బులు చేసుకోనీయ్. మధ్య నీకేంపోయింది!

పోలీ:- నాదేంలేదుగాని (బుర్ర గోక్కుంటూ) మా ఇన్‌స్పెక్టర్ మంచోడు కాదు.

4వ వా:— నువ్వూ ఒకరోజు ఇన్‌స్పెక్ట రయ్యే వాడివేగా? పోనీపోనీ. ఇటువంటి విష యాల్లో చూడవట్లే ఉండాలి.

పోలీ:— సరే, మీరంతా చెప్తున్నారుగాబట్టి వదిలేస్తున్నా. (పెద్దోడితో) ఇదిగో, సాయం కాలంవరకూ టైమిస్తున్నా. చీకటి పడింతర్వాత ఇక్కడేఉన్నారో, నిన్నూ ఆశవాన్నీగూడా స్టేషన్‌కు తీసుకెళ్లటం ఖాయం. ఆ! (జనంతో) మీరంతా ఇక్కడెందుకు దారికడ్డు? పదండి, పదండి.....

(జనం తమకు తోచింది ధర్మంచేసి వెళ్లిపోయారు. పెద్దోడు, చిన్నోడు డబ్బులు ఏరుకున్నారు. పోలీసు కొంతదూరం వెళ్ళి, తిరిగి వచ్చాడు)

పోలీ:— (పెద్దోడికి పావలా ఇస్తూ) ఇంద, ఈ పావలా ఉంచుకో. నేను పోలీసునైనా మనిషినేలే. మనిషికి మనిషే సాయం చేయాలి. ఆపైన దేముడు. ఇంతకుముందు నేనలా అన్నానని అనుకోకు. ఏం చెయ్యను, అది

భీము:— (పెద్దోడ్ని పట్టుకొని) ఏంర్రో, నాకే ఎగనామం పెడ్దామనుకున్నా—ఎదవనాయల కానా!

పెద్దో:— ఆ! దయ్యం! దయ్యం!

భీము:— దయ్యం కాదురా భూతం. దొం గెదవా, డబ్బుచ్చుకు దొడు తీద్దామనుకున్నావేం!

పెద్దో:— ఛ, ఛ, అదేం కాదశ. మువ్వు నిజంగా సచ్చినట్టు ఎత్తేస్తే, నేను నిన్నునిమ్మళ్ళు సేశా....

భీము:— ఏంగమ్మత్తో, పాడెత్తు! ఒక్కోడు వచ్చిపోతుంటే, నాసేవం సచ్చిపోయినట్టే అయిం దనుకో. వుసుక్కిన ఓరైనా మునుగు లాగేసి సూస్తే ఏంగాను! ఇంక ఈ ఆటొద్దురా. మరే దైనా సేసి బతుకుదాం.

పెద్దో:— అయితే బతికి బాగు వడ్డట్టే! మరోటి గిట్టుబాటు కాదురా బేదరూ! బతి కున్నోడంటే బగవంతుడిక్కూడా జాలిలేదు. సచ్చాడంటే సరి, సణుగుతూనో, గొణుగుతూనో



పరధ్యానం    చిత్రం—ఎస్. రత్నాకర్ (నిజామాబాదు)

నా ఉద్యోగ ధర్మం. వలుగురూ ఉన్నపుడే అధార్టీ చెయ్యాలి. లేకపోతే పోలీసును ఓ పిసరుకూడా లెక్కచేయరు. సాయంకాలానికల్లా ఆ శవాన్ని దహనంచేసే ఏర్పాటుచూడు. వస్తా....

[వెళ్ళిపోయాడు]

పెద్దో:— పోలీసుల్లోగూడామంచోల్లున్నారశ. (డబ్బు లెక్కపెట్టూ) హా ఎంతేడేసినా మూడు నిండందే! (శవాన్ని తట్టి) భీముడూ, ఒరేయ్ భీముడూ, ఓరూ రాకముందే లేవరా....ఇదేంట్రా కదలవ్. (గుండెమీద చెవిపెట్టి) ఆ! నిజంగా! ఒరేయ్ చిన్నోడో, మీాఅయ్య నిజంగానేసచ్చాడ్రో!

చిన్నో:— అయ్యో, అయ్యా! మువ్వు నిజం గానే సచ్చావంటే!

పెద్దో:— ఏడవకురా చిన్నా. కూటికోసం నాటకమాడ్తే అది కూస్తా నిజమైపోయింది. ఏంసేస్తాం కర్మ? ఇప్పుడే వస్తా వుండు. అన్ని ఏర్పాట్లా సేసొస్తా... (లేచి రెండు అడుగులు ముందుకు వేస్తాడు. భీముడి శవం దిగ్గునలేచింది.

కాస్తోకూస్తో ఇసిరేస్తారు. ఇంద నీభాగం. (డబ్బులిస్తాడు)

[పోలీస్ మళ్ళీ ప్రవేశించాడు]

చిన్నో:— అయ్యోయ్, మామోయ్, పోలీస్, పోలీసాయన....

పెద్దోడు, భీముడు:— ఆ! పోలీసే! ఊ, పరుగు లంకించు...

[ముగ్గురూ పారిపోయారు]

పోలీ:— (రోడ్డుమధ్యన ఆగి, వాళ్ళు వెళ్ళిన వైపుచూస్తూ)నేచూస్తున్నది నిజమా, వట్టిదా! నాకే టోపీపెట్టి టోకరా కొట్టారే! పాపమని పావలాకూడా ఇచ్చాను. బలే నాటకమాడారు. దొంగెదవలు! ఎక్కడికి పోతార్లే...

(విజిల్ ఊదుతూ వాళ్లవెంటబడ్డాడు)

(యవనిక)